ప్రజాశక్తి

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పల్నాడులో యథేశ్చగా అక్రమ మైనింగ్



దాచేపల్లి మండలంలో భూగర్భ వనరులు

- ఎవరు అధికారంలో ఉంటే వారిదే ఆధిపత్యం
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- కాసు, యరపతినేని మధ్య మాటల యుద్ధం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు ప్రాంతంలో అక్రమ మైనింగ్ యథేశ్చగా సాగిపోతోంది. 2014 నుంచి 2019 మధ్యలో టిడిపి హయంలో అక్రమమైనింగ్ జరుగుతుందని కోర్టు వరకు న్యాయపోరాటం చేసిన వైసిపి నాయకులు ఇప్పుడు వారు కూడా అదే పంథాలో పయనిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గురజాల నియోజకవర్గం మాడుగుల గ్రామం క్రిస్టల్ స్క్వాజ్ స్టోన్ మైనింగ్ చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా విన్పిస్తున్నాయి. స్క్వాజ్‌స్టోన్ మైనింగ్ మిశ్రమం విదేశాలకు ఎగుమతి చేసేందుకు కొంత మంది అధికార పార్టీ నాయకులు తవ్వుకుపోతుండగా అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారు. గురజాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ముగ్గురాయి నుండి రంగురాయి వరకు తవ్వుకుపోతున్నారు. గత నాలుగున్నర ఏళ్ల కాలంలో వేల టన్నుల స్కార్జ్ రాయిని మైనింగ్ చేసి విదేశాలకి అక్రమంగా ఎగుమతి చేస్తున్నారని విమర్శలు ఉన్నా గనులు, భూగర్భ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి పట్టీపట్టన్నట్టు వ్యవహరిస్తున్నారు. స్కార్జ్ రాయి తవ్వకానికి 15 ఏళ్ల లీజు ఉందని చెబుతూ ఒక ప్రాంతంలో లీజు అనుమతి తీసుకుని మరొక ప్రాంతంలో అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. గనులు, భూగర్భ శాఖతో పాటు అటవీ, విజిలెన్సు విభాగాలు కూడా ఈఏమాత్రం దృష్టిసారించడం లేదు. ఎవరైనా స్థానికులు ముడిసరుకు రవాణా చేస్తున్న లారీలను నిలిపివేసినా వారిపై అక్రమ కేసులుపెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దాచేపల్లి మండలం సున్నపు రాయి,రంగురాళ్లు, ముగ్గురాయి తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. నడికుడి, దాచేపల్లి, భట్రుపాలెం, రామాపురం, పిడుగురాళ్ల మండలంలోని కోనంకి గ్రామంలో అక్రమ మైనింగ్ జరుగు తోంది. సొసైటీ లీజుల సమయం ముగిసినా, పరిమితికి మించి మైనింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమ వ్యాపారం రూ.కోట్లతో జరుగుతున్నా ప్రభుత్వంకు రావాల్సి చాలాతక్కువగా వస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు.

కాసు కనుసన్నల్లోనే అక్రమాలు :యరపతినేని

ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కనుసన్నల్లో అక్రమ మైనింగ్ జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

2లో



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

నేడు,రేపు విఆర్ఎల రిలే దీక్షలు

- విఆర్ఎల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

2లో



బాలోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

భళా..బాలోత్సవం

అలరించిన సాంస్కృతిక పోటీలు

సృజనాత్మకతను నిరంతరం ప్రోత్సహించాలి : లావు రత్తయ్య

8లో

కన్నా నివాసంలో టిడిపి నేతలు భేటి

2లో

ప్రభుత్వం దిగిరాకుంటే ఉద్యమం ఉధృతం

ఎపి జెఎసి ఛైర్మన్ బండి శ్రీనివాసరావు

5లో

ఎన్నికలకు సమాయత్తం కావాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

2లో

పల్నాడులో యథేశ్చగా అక్రమ మైనింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. అయితే శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉండగానే పల్నాడులో భూగర్భ నిక్షేపాలుదోచుకున్నారని కాసు మహేష్‌రెడ్డి ప్రత్యారోపణ చేశారు. గురజాల వీరప్పన్ కాసు మహేష్ రెడ్డి, కెజిఎఫ్ సినిమా కు మించి మైనింగ్ చేస్తున్నాడని యరపతినేని ఆరోపించారు. మాడుగుల గ్రామంలో స్వాజ్ మైనింగ్ ను శనివారం యరపతినేని పరిశీలించారు. గతనాలుగున్నర ఏళ్ల కాలంలో కాసు మహేష్‌రెడ్డి రూ.వేల కోట్ల సంపదను దోచుకున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. దోచిన సంపద పంచుకునే క్రమంలోనే వైసిపిలో వర్గ విబేధాల వల్ల బ్రహ్మయ్య అనే వ్యక్తిని కొంత మంది హత్య చేశారని ఆరోపించారు.

దొంగే... దొంగ అని అరిచినట్లుంది : కాసు

2014 నుండి 2019 వరకు అక్రమ మైనింగ్ చేసి రూ. 3 వేల కోట్లు అక్రమ మైనింగ్ చేసి సిబిఐ విచారణ ఎదుర్కొంటున్న యరపతినేని శ్రీనివాసరావు తనపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆరోపించారు. 2008వ సంవత్సరంలో 15 సంవత్సరాల పాటు లీజుకు

ఒక కంపెనీకి అప్పటి ప్రభుత్వం మాడుగుల గ్రామంలో మైనింగ్ కి పర్మిషన్ తీసుకున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ విషయం తెలిసి కూడా యరపతినేని మాడుగుల వచ్చి నానా యాగి చేయడం ఏమిటని ప్రశ్నించారు. గురజాలలో ఎవరు మైనింగ్ చేసినా తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద లీజ్ పర్మిషన్ తీసుకోవాల్సిందేనని తెలిపారు. 2014 -2019 సంవత్సరంలో ఒక డేకోయిట్ లాగా ఒక బందిపోటు లాగా గురజాలను దోచుకుంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు.

కన్నా నివాసంలో టిడిపి నేతలు భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ నివాసంలో టిడిపి ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తదితరులు హాజరు అయ్యారు. సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.టిడిపి, జనసేనతో పాటు బిజెపితో కూడా పొత్తు ఉంటే ఏయే సీట్లలో సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుందనే అంశంపై చర్చించినట్టు తెలిసింది. అయితే చర్చల వివరాలను నేతలు మీడియాకు వివరించలేదు. సాధారణ భేటిగా పేర్కొన్నారు. వైసిపి బిసి అభ్యర్థులను ఎక్కువ మందికి అవకాశం ఇస్తుండటం వల్ల గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కనీసం రెండు అసెంబ్లీస్థానాల్లో బిసిలకు అవకాశం ఉండేలా చూడాలని పార్లమెంటుకు పోటీ చేయనున్న పెమ్మసాని, లావు లావు శ్రీకృష్ణదేవరాయులు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో గుంటూరు లోక్‌సభ పరిధిలో గుంటూరు పశ్చిమ, పల్నాడు పరిధిలో నర్సరావు పేట బిసిలకు ఇచ్చేలా చూడాలని చర్చించినట్టు తెలిసింది.వైసిపి నర్సరావుపేట ఎంపి స్థానంతోపాటు మంగళగిరి, గుంటూరు పశ్చిమ స్థానాలను ఇప్పటికే బిసిలకు కేటాయించిన నేపథ్యంలో ఈ అంశం చర్చించినట్టు సమాచారం. తాను నర్సరావుపేట నుంచి పోటీ చేయనున్నట్టు శ్రీకృష్ణదేవరాయులు అనంతరం నర్సరావుపేటలో నిర్వహించిన వ్యాపారులు,న్యాయవాదుల సమావేశంలో తెలిపారు. నర్సరావుపేట నియోజకవర్గంలో వ్యవసాయ, నీటి పారుదల రంగాల తో పాటు రైలు, రవాణా రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

వాటర్ ప్లాంట్‌లపై తనిఖీలకు సిఫార్సు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో మినరల్‌వాటర్ ముసుగులో నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్‌లను తనిఖీ చేసి నీటి నాణ్యత పరీక్షలుచేయాలని ఆహార నియంత్రణ శాఖ అధికారులకు లేఖ రాశామని మేయర్ కావటి మనోహర్ నాయుడు, కమిషనర్ చేకూరి కీర్తి శనివారం మీడియాకు తెలిపారు. వాటర్ ప్లాంట్ ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిలో కూడా బ్యాక్టీరియాఉందని ఇటీవల పరీక్షాకేంద్రాల్లో తేటతెల్లమయిందని శనివారం ప్రజాశక్తిలోవచ్చిన వార్తకు వారుస్పందించారు. కొన్ని వాటర్‌ప్లాంట్ నిర్వహణ సరిగాలేదని, నీటిలో బ్యాక్టిరీయా ఉందని నిర్ధారణ అయిందని తెలిపారు. వీటిపై తనిఖీ చేసేఅధికారం ఆహార నియంత్రణ శాఖదేనన్నారు. డయేరియా ప్రభలిన ప్రాంతాల్లో అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో పాత త్రాగు నీటి పైపు లను మార్చడం, స్కవర్ పిట్ లను ఏర్పాటు చేయడం, కాలువలకు సమాంతరంగా ట్యాపులను మార్పిడి చేశామన్నారు. గుంటూరు నగరానికి త్రాగు నీరు అందే ప్రకాశం బ్యారేజిలో పులిచింతల నుండి వచ్చే నీటిలో టర్బిడిటి ఉంటుందని, జనవరి 27 న పత్రికాముఖంగా తెలిపి ప్రజలు కొన్ని రోజులు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలిపామన్నారు. అయినప్పటికీ అప్పటినుండి వచ్చిన నీటిని ఎప్పటికప్పుడు హెడ్ వాటర్ వర్క్స్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రీజినల్ ల్యాబ్ నందు పరీక్షలు నిర్వహించిన పిదపనె శుద్ధ నీటిని సరఫరా చేయుట జరుగుతునన్నారు. అంతేకాక ప్రతి రిజర్వాయర్ క్లోరిన్ ప్లాంట్ ద్వారా రిజర్వాయర్ ను నీటినితో నింపే సమయంలోనే క్లోరిన్ గ్యాస్ ను తగు పాళ్ళలో కలుపుత జరుగుతునన్నారు. డిప్యూటి మేయర్ డైమండ్ బాబు మాట్లాడుతూ, మరమ్మతుకు గురయ్యిన సుద్దపల్లి డొంక యస్.టి.పి ని మరమ్మతు చేయకుండా, మొటార్లను ఏర్పాటు నిర్లక్ష్యం వహించినందున గత ప్రభుత్వంలో నగరంలోని 27 మంది మతికి కారనంయ్యిందన్నారు.

నేడు, రేపు విఆర్‌ఎల రిలే దీక్షలు

- విఆర్‌ఎల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం 18, 19 తేదీలలో విజయవాడలో జరిగే రిలే దీక్షలను జయప్రదం చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విఆర్‌ఎలకు పేస్కేల్ ఇవ్వాలని, 2018 నుండి రికవరీ చేసిన డిఎ బకాయిలను తిరిగి చెల్లించాలని, నామినీలను విఆర్‌ఎలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే దీక్షల్లో విఆర్‌ఎలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ఈనెల 20వ తేదీలోగా స్పందించని పక్షంలో ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్లటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య గ్రామాలలో వారధులుగా పనిచేస్తూ, శిస్తు వసూలు ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తున్న విఆర్‌ఎలు గత ఆరేళ్లుగా జీతాలు పెరగక కుటుంబాలు అవస్థలు పడుతున్నాయన్నారు. ఇది చాలదన్నట్లు వీఆర్‌ఎలకు దశాబ్దాల నుండి అమలులో ఉన్న డిఏను నిలిపివేయటమే కాక గతంలో చెల్లించిన డిఎను రికవరీ చేసి, విఆర్‌ఎల సమస్యను మరింత పెంచిందన్నారు. తెలంగాణ మాదిరిగా ఎపిలోనూ పేస్కేల్ అమలు చేయాలని కోరారు. గత ఎన్నికలకు ముందు విజయవాడలో జరిగిన ధర్నా శిబిరానికి జగన్మోహన్‌రెడ్డి హాజరై తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే విఆర్‌ఎల జీతం రూ.15000లకు పెంచుతామని ప్రకటించినా అమలు చేయలేదన్నారు. ఆరు నెలల క్రితం రూ.500 పెంచుతామని ఫిబ్రవరి 2న జిఒ ఇచ్చిందని, అదే సందర్భంలో 2018 నుండి విఆర్‌ఎల జీతం నుండి ప్రతి నెలా రూ.300లు డిఎ రికవరీ చేసిందన్నారు. రికవరీ నిధులు తిరిగి విఆర్‌ఎలకు ఇస్తామన్న వాగ్ధానం అమలు చేయలేదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు టి అంజి మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, నామీనలను విఆర్‌ఎలుగా గుర్తించాలని కోరారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగీసాహెబ్, రాష్ట్ర కోశాధికారి వడ్డే బాజీబాబు, జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సమాయత్తం కావాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జేసీ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, డిఆర్‌ఓ పెద్ది రోజాతో కలసి ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అందుకు సన్నద్ధతగా వివిధ టీములకు నోడల్ అధికారులుగా విధులు కేటాయించడం జరిగిందన్నారు. వారందరూ ఎన్నికల నియమావళిని , విధి విధానాలను బాగా ఆకళింపు చేసుకొని ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాల్సి వుంటుందన్నారు. జనవరి 22వ తేదికి ముందు ఉన్న క్లైమ్స్ అన్నీ మరో మూడు రోజులలోపు పూర్తి చేయాలని, అలా పూర్తిచేయని అధికారులపై నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో మ్యాన్ పవర్, ట్రైనింగ్, మెటీరియల్, ట్రాన్స్‌పోర్ట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్ యాక్టివిటీ, లా అండ్ ఆర్డర్ , సెక్యూరిటీప్లాన్ , ఈవియం, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, బ్యాలెట్ పేపర్ / పోస్టల్ బ్యాలెట్ , మీడియా, కమ్యూనికేషన్‌ప్లాన్ , ఎలక్టోరల్ రోల్ , కంప్లయింట్ రెడ్రసల్ అండ్ ఓటర్స్ హెల్ప్‌లైన్ టీముల నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపడుతున్న చర్యలను వివరించడం జరిగింది. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి , ఆర్డిఓ శ్రీఖర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిర్లక్ష్యమే డయేరియాకు మూలం

జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గత వారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధి బారినపడి 200 మందికిపైగా ఆస్పత్రి పాలైతే ప్రభుత్వం,మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మొక్కుబడిగా స్పందించారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గుంటూరు లో గత కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగడం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార వ్యాధి బారిన పడి వాంతులు, విరేచనాలతో వరుసగా గుంటూరు ఆస్పత్రికి వస్తుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు చాలా తేలిక భావంతో వ్యవహరించడం తగదన్నారు. గుంటూరు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను శనివారం సాయంత్రం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటి వరకు గుర్తించలేదన్నారు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారని తూతూ మంత్రంగా తీసుకుంటున్న చర్యలు తప్ప శాశ్వత ప్రాతిపదికన తీసుకున్నచర్యలు లేవన్నారు. ఆస్పత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలని, కలుసితంపై విచారణ చేపట్టాలన్నారు.ఏమైనా లోపాలుంటే వెంటనే సరిచేయాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేశ్ పాల్గొన్నారు.

తెలుగు సంగీతాన్ని ప్రపంచానికందించిన వాగ్గేయకారుడు త్యాగరాజు : విసి

ప్రజాశక్తి - ఎఎన్‌యు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం స్కూల్ ఆఫ్ మ్యూజిక్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం పంచరత్న గోష్టి గానం నిర్వహించారు. ఇందులో సద్గురు త్యాగరాజ స్వామి 177వ ఆరాధన నిర్వహించారు. ఆల్ ఇండియా రేడియో టాప్ గ్రేడ్ ఆర్టిస్టు, కంపోజర్‌గా పేరొందిన కళారత్న మోడుముడీ సుధాకర్ త్యాగరాజ కృతులు ఆలపించారు. కర్ణాటక సంగీతం ద్వారా ప్రపంచంలోని ఏ సంగీతాన్ని అయినా అభ్యాసం చేసే అవకాశం త్యాగరాజ కీర్తనల ద్వారా ఉంటుందని సుధాకర్ పేర్కొన్నారు. సంగీతానికి మూలపురుషునిగా ఆయనను అందరూ గౌరవిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ త్యాగరాజ గానం చేసిన సుధాకర్ ను, ఆయన బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విభాగం డీన్ డాక్టర్ జి. అనిత, డాక్టర్ సి.మంజుల , రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ఆర్ట్స్, ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

స్కోప్ ఫౌండేషన్ మరియు లైబ్రరీ సైన్సు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యక్తిత్వ వికాస కేంద్రం బ్రోచర్ ను వైస్ చాన్సలర్ ప్రొపెసర్ పి.రాజశేఖర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కోప్ ఫౌండేషన్, లైబ్రరీ సైన్సు డిపార్ట్మెంట్ కలిసి విద్యార్థులలో మంచి ఆలోచనలు, సృజనాత్మకతను, యువతను మంచి మార్గంలో నడిపించుటకు. వ్యక్తిత్వ వికాస కేంద్రం ఎర్పరచడం గొప్ప విషయమని డాక్టర్ కొండలరావుని ఆధినందించారు. అధ్యాపక సంఘం అధ్యక్షులు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి వ్యక్తిత్వ వికాసం ద్వారా యువతను మెల్కోప్పుడం నిరుపేద విద్యార్థుల మధ్య సేవ చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో దూరవిద్యా కేంద్రం పరీక్షల కో ఆర్డినేటర్ డాక్టర్ కే.సోమశేఖర్, థియోటర్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ హనరరీ ప్రొపెసర్ డాక్టర్ భూషన్ పాల్గొన్నారు.

భవిష్యత్తు కార్యచరణపై రేపు భేటి

తాడిశెట్టి మురళీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపిలో తనకు, తన సోదరుడు మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావుకు గుర్తింపులేనందున భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక శుభం కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్టు మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టిమురళీ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు ఎటువంటి పదవులు లేకుండా పార్టీ కోసం పనిచేశామన్నారు. 2019లోపలు నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అయినా ఇప్పటి వరకు ఎటువంటిగుర్తింపు లేనందున పార్టీని వీడనున్నట్టు తెలిపారు.



ఎన్నికల విధుల్లో బాధ్యతగా ఉండండి

పోలీస్ అధికారులకు అదనపు ఎస్‌పి సూచన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న సార్వత్రిక ఎన్నికలలో పాటించాల్సిన నిబంధనలు, అవలంభించాల్సిన పద్ధతులపై శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఎస్‌ఐ, హెడ్ కానిస్టేబుల్స్‌కు శిక్షణ వర్కుషాపును నిర్వహించారు. అదనపు ఎస్‌పి జి.వి.రమణమూర్తి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నియమావళి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి గురించి, చేయవలసిన విధుల గురించి అవగాహన తరగతులు నిర్వహించారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది వారి వారి పరిదిలో ముందస్తు సమాచారాన్ని సేకరించి ఆ సమాచారాన్ని సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పట్ల, మరియు మహిళల పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. జిల్లాలో పని చేస్తున్న ప్రతి పోలీసు అధికారి ఆయా ప్రాంతాల్లో గతంలో జరిగిన వివాదాలు, ఘర్షణలపై పూర్తి అవగాహనతో ఉండి ఈసారి అటువంటి పరిస్థితులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, గ్రామాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి మరియు సెక్టార్ పోలీస్ అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి, ఎన్నికలకు సంబంధించిన ముఖ్య విషయాలపై సమాచారం సేకరించాలన్నారు. ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల నియమాలు గురించి అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు, శాంతి కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. రానున్న ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మోడల్ ప్రవర్తనా నియమావళిని ప్రవేశపెట్టడం, ఎన్నికల సమయంలో పోలీసు అధికారుల పాత్ర యొక్క ప్రాముఖ్యతను గురించిన వివరాలను వెల్లడించారు. బాధ్యతగా ఉద్యోగ విధులు నిర్వహించాలని, ఇతరుల పట్ల గౌరవంగా మాట్లాడాలని, అనవసర విషయాలలో జోక్యం చేసుకోకూడదన్నారు. వెస్ట్ డివిజన్ డిఎస్‌పి మహేష్, డి సి ఆర్ బి. డిఎస్‌పి శ్రీనివాసరావు, ఎలక్షన్ నోడల్ అధికారులుగా వున్న సిఐలు చంద్ర శేఖర్, బిలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి మంగళగిరి

గుంటూరు జిల్లా, బాపట్ల, ప్రకాశం, కృష్ణ జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాల లోని డిగ్రీ చదివిన, విద్యార్థినీ, విద్యార్థులకు మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత సాఫ్ట్వేర్ కోర్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు వంగర సురేష్ కుమార్ తెలిపారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో వంగర సురేష్ మాట్లాడుతు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు ఫోన్‌లో 7093529750 సంప్రదించాలన్నారు. సమావేశంలో కుమార్, రవి కుమార్, ఆదినారాయణ, రమేష్, శ్రీనివాస్ కోటేశ్వరరావు, భానుప్రదీప్, వెంకటాద్రి పాల్గొన్నారు.

నర్సుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు నర్సింగ్ సిబ్బంది చేస్తున్న సేవలను మరువలేమని ముఖ్యంగా వాంతులు, విరోచనాలతో వచ్చిన వందలాదిమంది రోగులకు మెరుగైన చికిత్సలుచేసి వారిని బతికించారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. శనివారం స్టాఫ్ నర్సులు నుంచి హెడ్ నర్సులుగా 19 మంది పదోన్నతి పొందారు. అందులో గుంటూరుకు 17 మందిని కేటాయించారు. ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బందికి ఆయన నియామక పత్రాలను అందచేశారు. ప్రతి వైద్యుల తో పాటు నర్సింగ్ సిబ్బంది కూడా సేవలు అందించారని ఆయన చెప్పారు. పదోన్నతులు పొందిన హెడ్ నర్సులు స్టాఫ్ నర్సులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గత 30 ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖ లో పదోన్నతులు పొందక అనేక మంది నిరాశకు గురయ్యారని అందులో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఉన్నారని అయన గుర్తు చేసారు. జూనియర్ లు గా పని చేస్తున్న వారికి పదోన్నతులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు బాద్యత గా పని చేసి రోగులకు సేవలు అందించాలని ఆయన చెప్పారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయము తో పని చేస్తూ రోగుల ప్రాణాలను కాపాడాలని ఆయన సూచించారు. గత వారం రోజుల నుంచి సెలవులు పెట్టకుండా రోగులకు వైద్య సేవలు అందించిన ఘనత ఈ శాఖ కె దక్కుతుందని ఆయన అన్నారు. రోగులకు సేవలు చేస్తూ ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.



పదోన్నతి ఉత్తర్వులు అందిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

ఉత్తమ కవితా రచయితగా ఎంపికైన ఆళ్ల

ప్రజాశక్తి తెనాలి : లైట్ రైటర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సాహిత్య పోటీలో పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు ఉత్తమ కవితా రచయితగా ఎంపికయ్యారు. ఆయన మాతభాష మాధుర్యం శీర్షికన రచించిన కవితకు ఉత్తమ రచయితగా ఎంపికైనట్లు సంస్థ ప్రకటించిందని నాగేశ్వరరావు శనివారం తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులుగా కె.పద్మావతి, కె.విద్యుల్లత, టి.సాధనలు వ్యవహరిస్తున్నారని, వారు పంపిన ఎంపిక పత్రాన్ని ఆళ్ళ అందుకున్నారు. ఎలైట్ రైటర్స్ అసోసియేషన్ సంస్థ చైర్మన్ డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

ఆలయంలో చోరీ

సుబ్బయ్యపాలెంలో హుండీని తీసుకెళ్ళిన దుండగులు

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో సుబ్బయ్యపాలెంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగి ఉండవచ్చునని గ్రామస్థులు, ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామంలో గల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కి వెళ్ళిన భక్తులు, గ్రామస్థులు ఆలయంలో హుండీ కనబడక పోవటంతో చోరీ జరిగిందని గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు గుడిలో ఉన్న హుండీని తీసుకెళ్లారని వారు తెలిపారు. హుండీలో సుమారు రూ.15వేల కు పైగా నగదు అపహరణకు గురైందని వారు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనంతరం సమాచారము తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఆలయకమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కె.పి.రవీంద్ర తెలిపారు.

దస్తావేజులు పోయినవి

నా పేరు చెరుకూరి నాగేశ్వరరావు తండ్రి చెరుకూరి భూపతయ్య, మండెపూడి గ్రామ నివాసి. మా తండ్రి గారైన చెరుకూరి భూపతయ్య 1972 సం॥లో సర్వే నెంబర్ 370-1బిలో 0.93 సెంట్లు భూమిని కొనుగోలు చేయించుకున్నారు. ఆ దస్తావేజు నెంబర్ 32/1972 గల ఈ దస్తావేజులు మండెపూడి నుండి అమరావతికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినవి. ఎంత వెదికినా కనిపించలేదు. కాబట్టి పోయినట్లు గుర్తించాను. కావున నా దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా ఫోన్ నెంబర్ 6309602529కు సమాచారం ఇచ్చి అందజేయగలరని మనవి.

దావా సమను

ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No: 144/2016

కడియాల అంజమ్మ .... వాది

జ

కామేపల్లి వీరాంజనేయులు వగైరా ... ప్రతివాదులు

To

D6) ఏలూరి శ్రావణి, తండ్రి శివ రామాంజనేయులు 3rd లైను, చైతన్యపురి, సాయిబాబా గుడి రోడ్డు గుంటూరు.

వాది మీ వగైరాలపై డిక్లరేషన్ మరియు పర్మినెంట్ ఇంజెక్షన్ వగైరా పరిహారముల నిమిత్తం పై నెంబర్ న దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 04-03-2024కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి పైకోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 04-03-2024

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు

మొలకలపల్లి అజయ్‌బాబు

గుంటూరు రామమూర్తి

వాది తరపున అడ్వకేట్స్

రాజా పానగల్ రోడ్డు, ఒంగోలు

మహారాజశ్రీ శ్రీయుత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 98/2021

సాదు శ్రీనివాసరావు .... వాది

వర్సెస్

వెలమూరి రేవతి వగైరాలు ....ప్రతివాదులు

To

D3) వెలమూరి భారతి

D/o (లేటు) వెలమురి గోపాలకృష్ణ ప్రసాద్,

బీ.సీ. కాలని, అల్లిరివారిపాలెం గ్రామం,

పిన్ నెంబర్ - 522603, నరసరావుపేట

మండలం, గుంటూరు జిల్లా.

నోటీసు

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు తెలియజేయునది ఏమనగా పై దావా లో తేది 03.04.2024 న మీ హాజరు నిమిత్తం వాయిదా ఉన్నందున ఆ రోజు మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల కోర్టు వారు పై కేసు నందు మీ పరోక్షములో తీర్మానం చేయుదరని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేది : 03-04-2024

ఇట్లు

బి.సురేంద్ర చక్రవర్తి

షేక్ ఉస్మాన్ సాహెబ్

వాది తరపు న్యాయవాదులు

ఒంగోలు, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

F.C.O.P. No. 128/2023

తాటికొండ మౌనిక .... వాది

Vs

కన్నెగంటి శ్రీనివాస్ ..... ప్రతివాది

To

ప్రతివాది

కన్నెగంటి శ్రీనివాస్,

S/o. ఆప్పారావు, R/o. ఆంధ్ర బ్యాంక్ వెనుక,

అమృతలూరు ఊరు మరియు మండలం,

గుంటూరు జిల్లా, ఫోన్ నెంబర్ 77940 70201.

పై నంబరులో గల కేసులో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా, నోటీసు చేరనందున శ్రీకోర్టు వారు ఈప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 01-03-2024 ఉదయం10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపు కొనవలసినది, లేని యెడల పై తెలిపిన కేసులో అన్నీ మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు

తేది : 16-02-2024.

ఇట్లు

పంగులూరి గోవిందయ్య

Reg. No. 943/1987

అడ్వకేట్, ఒంగోలు.

ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 310/2018

ఇన్

OS No: 144/2016

కడియాల అంజమ్మ .... పిటిషనరు(వాది)

వర్సెస్

కామేపల్లి వీరాంజనేయులు వగైరా

... రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

To

R6) ఏలూరి శ్రావణి

తండ్రి శివ రామాంజనేయులు 3rd లైను,

చైతన్యపురి, సాయిబాబా గుడి రోడ్డు, గుంటూరు.

పిటిషనరు(వాది) మీ వగైరాల పై డిక్లరేషన్ మరియు పర్మినెంట్ ఇంజెక్షన్ వగైరా పరిహారముల నిమిత్తం దావా చేసి దావా తీర్మానం అయ్యేవరకు పిటిషనరు(వాది) అనుభవములకు అడ్డు ఆటంకములు కలుగ చేయకుండా టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం పై పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 04-03-2024కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి పైకోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 04-03-2024

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు

మొలకలపల్లి అజయ్‌బాబు

గుంటూరు రామమూర్తి

పిటిషనరు తరపున అడ్వకేట్స్

రాజా పానగల్‌రోడ్డు, ఒంగోలు

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.పి. 3/21

బిట్వీన్ :

వరికూటి హరికృష్ణ .... పిటీషనర్

వర్సెస్

రావిపాటి రవికుమార్ అండ్ అదర్స్ ... రెస్పాండెంట్స్

టు

R5- నంబూరి సాంబశివరావు R/o. 8వ లైన్, లక్ష్మీపురం, గుంటూరు.

R7- యగంటి వెంకటేశ్వర్లు R/o. చంద్రమౌళి నగర్, గుంటూరు.

R19 - చందు అమ్మారావు, R/o. గెయిట్ థియేటర్ దగ్గర, గంగానమ్మ పేట, తెనాలి. గుంటూరుజిల్లా.

పై నెంబరు ఐ.పి.లో మీకు కోర్టుద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను, మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా తిప్పి పంపుచున్నందున, మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పై కోర్టువారు ఉత్తుర్వులు జారీ చేస్తూ ది. 15-3-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పై ఐ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది : 15-3-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఎ.కాశీవిశ్వనాథరాజు,

పిటీషనర్ తరపు అడ్వకేట్

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No. 55/2022

in

O.S. No. 96/2018

కోట శ్రీనివాస రెడ్డి ..వాది/పిటిషనర్

వర్సెస్

లక్కు చిన్న వెంకటేశ్వర్లు & అదర్స్

..ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To:

R5: యరబోతులు మనోష,

W/o. సురేంద్ర రెడ్డి,

D/o. లేటు చిన్న వెంకటేశ్వర్లు,

R/o. మన్నేపల్లి గ్రామము, తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.

ప్రస్తుతం,

పెంట్‌హౌస్, తులసినిలయం, 6వ లైను, విజయపురి కాలనీ, గుంటూరు.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు **తే.13-03-2024** న ఉదయం గం॥10-30 నిముషములకు, పై కోర్టులో స్వయంగా గాని, లేక ఏజెంటు ద్వారా హజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షము తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 13-03-2024

ఇట్లు

జి.టి. శివశర్మ

స్థలం: దరిశి

వాది తరుపు అడ్వకేట్,

తేది: 16-02-2024

దరిశి, ప్రకాశం జిల్లా.

REVISED NOTICE

THE ANDHRA CRICKET ASSOCIATION

VISAKHAPATNAM

The Execution of proposed work at ACASKRBR Cricket Ground, Narasaraopet, Palnadu District, which is published on 16-02-2024 in this daily paper is cancelled.

Regrets for inconvenience

Secretary

Andhra Cricket Association, Visakhapatnam.

CHANGE OF NAME

I, PUSAPATI RAMYA DEEPTHI, D/o Pusapati Srinivasa Raju, Aged 25, R/o Flat No. 304, Haritha Dream Park Apartments, Near Sanjeevani Towers, Narasaraopet Road, Venkatapathi Colony, Sattenapalli Town and Mandal, Palnadu Dist. AP. In my Mother's Aadhar Card her name mentioned as "**PUSAPATI MASTANAMMA**". But In my Passport bearing No. U1746414, In my SSC marks memo Roll No. 1317119995 and in my Intermediate marks memo Roll No. 1518219939 my Mother's Name mentioned as **PUSAPATI MAMATHA**. I state that **PUSAPATI MASTANAMMA** and **PUSAPATI MAMATHA** are not different persons. but one and the same i.e. my mother Hence **PUSAPATI MASTANAMMA** alias **PUSAPATI MAMATHA.**

IN THE HONOURABLE COURT OF THE MACT CUM IV ADDITIONAL DISTRICT JUDGE CUM S.C., ST. JUDGE AT SRIKAKULAM.

M.V.O.P. 100/2023

Between:

Mylapalli Satyam ...Petitioner

And:

Shaik Abdullah @ Mukku & 2 Others

...Respondents

To

R-1. Shaik Abdullah @ Mukku S/o Shaik Mastan, Muslim, aged 35 years, Driver of the lorry bearing No. AP07TA9799, residing at Vengalareddy Colony, Narasaraopeta village, Guntur District, Andhra Pradesh.

NOTICE

Please take notice that the above MVOP No. 100/2023 is posted to 11.03.2024 for your appearance (R1). You are hereby directed to appear before the above **Hon'ble Court at 10.30 AM on 11.03.2024** in person or through Advocate without fail. Otherwise the matter will be decided in your absence.

YENNI SURYA RAO

ADVOCATE, SRIKAKULAM,

CELL: 9440609834.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన SMFG India Home Finance Co Ltd., (formally Fullerton India Home Finance Co. Ltd.,), Guntur వారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ వద్దకు ప్రకాశంజిల్లా, చీరాల సబ్ డిస్ట్రిక్, చీరాల, ఉడ్‌నగర్ నివాసం కాపురస్తులు షేక్ మహమ్మద్ రఫీ తండ్రి : షేక్ తంగెళ్ళ సాహేబ్ గారు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తికి ది. 18-07-2014 పార్టీషన్ డీడ్ నెం. 3165/2014 చీరాల ఎస్‌ఆర్‌ఓ ద్వారా పొంది సర్వహక్కులతో అనుభవిస్తున్న ఆస్తిని తనఖా వుంచి రుణం కొరకు నా క్లయింట్‌ని సంప్రదించి వున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింక్ గిఫ్ట్ దస్తావేజులు ది.2-6-1969 గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1384/1969 చీరాలెస్‌ఆర్‌ఓ పోయినవి. సదరు విషయమై చీరాల వన్‌టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేసి వారి వద్ద నుండి 20-1-2024 నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ No. MLDO 12400392530గా పొంది వున్నామని చెప్పి అట్టి ఆస్తికి నా క్లయింట్ రుణము కొరకు సంప్రదించి ఈ దిగువ సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, పోయిన దస్తావేజులపై గాని, పొందబోవు రుణముపై గాని ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు, క్లయిమ్‌లు, సెక్యూరిటీలు, హక్కులు వున్నచో 7 రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈ అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లెయిమ్‌లు తెలియజేయనిచో నిష్చేచి ఆస్తిగా పరిగణించబడునని మరియు గడువు అనంతరం వచ్చు ఆక్షేపణలు, వగైరాలు నా క్లయింట్ హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా, చీరాల సబ్ డి., చీరాల మున్సిపల్ ఏరియా, ఓల్డ్ మున్సిపల్ వార్డు నెం. 6, మున్సిపల్ వార్డు22, టౌన్ సర్వే నెం. 6, బ్లాక్ నెం.8, టౌన్ సర్వే నెం. 365, డి.నెం. 276/3, డోర్ నెం. 22-12-22, ఎసెస్‌మెంట్ నెం. 1032009990, ఉడ్‌నగర్ ఎక్స్టెంట్ 146 Sq.Yards ఆర్‌సిసి డాబా హద్దులు

ఉత్తరం: సయ్యద్ హుస్సేన్ సాహెబ్ గారు విక్రయించిన ఆస్తి హద్దు అ. 43.03 లు

తూర్పు : ఈ ఆస్తి ప్రహరీగోడ వెంబడి బజారు హద్దు అ. 32.00లు

దక్షిణం : ఈ ఆస్తి ప్రహరీగోడ వెంబడి కాటి మోజెస్ గారి ఆస్తి హద్దు అ. 42.00లు

పడమర : ఈ ఆస్తి ప్రహరీగోడ వెంబడి దోనె లూథల్ గారి ఆస్తి హద్దు అ. 30.00లు

శ్రవణ్ త్రిపురమల్లు, B.A., LL.M.

Advocate, D.No.22-11-69, Tripuramallu Complex, Thunuguntlavari Street, Lalapet, Guntur. Cell : 9032457497



ప్రజాశక్తి అమరావతి

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అమరావతి జేఏసీ శనివారం అమరావతిలో ధర్నా నిర్వహించారు. ఏపీ జేఏసీ అధ్యక్షులు నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో తమ ముఖ్యమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏలు , పెన్షనర్స్ కి రావాల్సిన క్వాంటమ్ ఆఫ్ పెన్షన్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఒకటో తేదీకి జీతాలు ఇవ్వాలని మొదలైన డిమాండ్లు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు డిడి నాయక్ గుం టూరు అమరావతి తాలూకా కార్యదర్శి నాగేశ్వరరావు ట్రెజరర్ పూర్ణయ్య ,సహా అధ్యక్షులు వెంకటాద్రి, ఉపాధ్యాయుల అసోసియేషన్ మట్టి సాంబశివరావు, మరియదాసు, ఐజాక్ అరుణ్ రావు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోటేశ్వరరావు,తిమ్మయ్య, పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

ప్రజాశక్తి- వినుకొండ

స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమాన్ని ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ గోకనకొండ శరత్ బాబు సందర్శించారు. ఆశ్రమాన్ని పరిశీలించి వృద్ధుల యోగక్షేమాలు విచారించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, ఆశ్రమానికి బియ్యం అందజేశారు. అదేవిధంగా ప్రతి నెలా ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగం చేసుకుంటూ వృద్ధులకు సేవ చేస్తున్న గుమ్మడి ఎంతో అభినందనీయుడని అన్నారు. గత నెల జన వరి 26న కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం, ఆర్టీసీ అధికారుల ప్రశంసలు అందుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వినుకొండ డిపో మేనే జర్ బి.కోటేశ్వరనాయక్, ఎస్కె జానీ బాషా, గుమ్మడి పాల్గొన్నారు.



ఆదరణ మానవ సేవా సమితి.. దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక ఆదరణ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో మాచర్ల మండలం బోధనంపాడు చెంచుకాలనీ లో 30 మంది పేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు పలుకూరి జోసెఫ్ బాబు మాట్లాడుతూ నిరుపేదల కోసం సేవా కార్య క్రమం చేపట్టినట్లు తెలిపారు. విపి సౌత్ లోని ఎస్బిఐ మేనేజర్ ఫణీంద్ర కుమార్ సహకారంతో దుపట్లు పంపిణీ చేశామన్నారు. సర్పంచ్ దేవదానం, ఏపీఆర్జేసి అధ్యాపకులు పి.సుబ్బారెడ్డి, గంటా సత్యనారాయణ, రామయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

వాలంటీర్లు సంక్షేమ వారధులు



'వాలంటీర్లకు వందనం'లో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సంక్షేమ పథకాలను ఒక్క రూపాయి అవినీతి, వివక్షత లేకుండా నేరుగా ప్రజలకు అందిస్తున్న సేవా సైనికులు, సంక్షేమ వారధులు వాలంటీర్లని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు . సత్తెనపల్లి మండల పరిషత్ కార్యాలయలో శనివారం ఏర్పాటు చేసిన 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరో రెండు నెలల పాటు పేదల భవిష్యత్తు మార్చేందుకు మనమందరం చేస్తున్న యుద్ధంలో వలంటీర్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. యువ ముఖ్యమంత్రి వారిని భావి లీడర్లుగా భావిస్తున్నారని ఆ దిశగా వారు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. తెలుగుదేశం హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ పర్వం కొనసాగగా జగన్ పరిపాలనలో సామాజిక సేవ, ఔదార్యం కొనసాగిందన్నారు. అనంతరం మండల స్థాయిలో సేవారత్న అవార్డుకు ఎంపికైన నందిగామకి చెందిన వాలంటీర్లు ఆశాజ్యోతి, చట్టా రేణుక , గుడిపూడికి చెందిన అల్లం పోలేశ్వరి, అబ్బూరుకి చెందిన సయ్యద్ మొహిద్దీ న్ బాషా, ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన ఉదంతా లక్ష్మీ లకు ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున రూ1.50 లక్షల నగదు బహుమతిని, ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో మంత్రి , స్థానిక నేతలు సత్కరించారు. మండలంలో మిగిలిన 388 మందికి ఒక్కొక్కరికి రూ. 15 వేల చొప్పున రూ.58.20 లక్షలు నగదు పురస్కారాన్ని అధికారులు పంపిణీ చేయనున్నారు. వెరిసి మండల వ్యాప్తంగా 404 మంది వాలంటీర్లకు గాను రూ. 59 లక్షల 70 లను ప్రభుత్వం ప్రోత్సాహంగా అంది స్తున్నట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి షేక్ యలవర్తిపాటి జై బోన్ బి, రూరల్ మండల కన్వీనర్ ఆర్. పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కె.విజయ భాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఎ.శివ ప్రసాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ జైపాల్ ఎంపీడీవో జగదీష్ పాల్గొన్నారు

'ఎడెక్స్'తో ఒప్పందం రద్దు చేయకపోతే ఆందోళనకు సిద్ధం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. సాయికుమార్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎడెక్స్ సంస్థతో ఉన్నత విద్యలో ఆన్లైన్ కోర్సుల ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు కమిటీ డిమాండ్ చేసింది.ఈ సంధర్భంగా పల్నాడు జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాల ముసుగులో ప్రభుత్వ విద్యా రంగంలో ప్రయివేటు సంస్థల జోక్యం, ఆన్లైన్ కోర్సుల విధా నం తీసుకురావడం ప్రభుత్వ విద్యా రంగానికి నష్టం వాటిల్లుతోందని అన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిగ్రీలో చేరే విద్యార్థుల సంఖ్య లక్ష మందికి పడిపోయిందని, నాలుగేళ్లలో డిగ్రీతో డ్రా పౌట్స్ పెంచుతోందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో డిగ్రీ కళాశాలల ఎర్పాటు చేసి, అధ్యాపకులను నియమించి డిగ్రీ విద్యను వాటి ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాల్సి ఉండగా, ఆన్లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సం స్థతో ఒప్పందం మరింత ఆందోళన కలిగిస్తోందని అన్నారు. నూతన సాంకేతికత ఎప్పటికీ టీచర్ కి ప్రత్యామ్నాయం కాదని యునెస్కో నివేదికలో వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలోనే ఆన్లైన్ కోర్సులు వల్ల విద్యార్థికి చదువు దూరం అయిందని ఆందోళన చెందు తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ కోర్సులు తీసుకురావడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నీరుగార్చి ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్స హించి భవిష్యత్తులో పూర్తిగా విద్యను ఆన్లైన్ విధానంలో తీసుకుని వచ్చేందుకేనని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికే వందల కోట్లు ముట్టచెప్పిన బైజూస్ ఒప్పందంతో విద్యార్థులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ఇదే మాది రిగా ఎడెక్స్ కంపెనీకి రూ.కోట్లు కట్టపెట్టేందుకే ఈ ఒప్పందం చేశారని, ఇది అంతర్జాతీయ ప్రమాణాల అందిస్తున్నామనే ముసుగులో జరుగు తోందని ఆరోపించారు. ఇది కేవలం ఎన్నికల్లో లబ్ది కోస మేనని, వెంటనే విద్యార్థులకు నష్టం వాటిల్లేటువంటి ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఆన్లైన్ కోర్సుల విధానం ఆలోచన విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ చేస్తోందని, లేని పక్షంలో ఆందోళనకు 'సిద్ధం' అవుతామని హెచ్చరించారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు

తప్పని వేతన కష్టాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు తమ జీతాల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. వేతన కష్టాలు తప్పడం లేదని ఉద్యోగస్తులు విమర్శిస్తున్నారు. అసలే తక్కువ జీతాలు, దీనికితోడు ఆలస్యం. జనవరి నెలాఖరులో సిఎఫ్ఎంఎస్ ఆగిపోయి ఇంత వరకు ప్రారంభము కాక పోవడంతో జనవరికి సంబధించిన జీతాలు స్థానిక మున్సిపల్ శాఖలో పని చేస్తున్న వారితో పాటు నియోజకవర్గ స్థాయిలో వివిధ శాఖల్లో పనులు చేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జనవరి జీతాలు ఫిబ్రవరి 17వ తేదీ దాటినా రాలేదు. ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ప్రతి నెలా జీతాలు ఆలస్యం కావడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని, ఇంటి అద్దెలు,నిత్యా వసర సరుకులు,పిల్లల స్కూల్ ఫీజు లకోసం అప్పుల చేయాల్సివస్తోందని ఆయా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సిఎఫ్ఎంఎస్ సిస్టం తెరచి జీతాలు వెంటనే ఇవ్వాలని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్నారు.

పారిశుద్ధ్య కార్మికునికి గాయాలు.. పరిస్థితి విషమం



డేరంగి కోటయ్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు మున్సిపాలిటీ ట్రాక్టర్ కింద పడి గాయాలు పాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం శనివారం యధావిధిగా తోటి కార్మికులతో విధులకు హాజరైన డేరంగి కోటయ్య విధుల మధ్యలో అందరితో కలిసి అల్పాహారం తీసుకొని తోటి కార్మికులు కంటే ముందుగా ట్రాక్టర్ వద్దకు వెళ్ళాడు. ఈ క్రమంలో తోటి కార్మికులు ట్రాక్టర్ వద్దకు వచ్చి చూడగా ట్రాక్టర్ ముందు టైరు కింద పడి ఉన్నాడు. తీవ్ర గాయాలపాలైన కోటయ్యను తోటి కార్మికులు హుటాహుటిన పట్టణం లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. కోటయ్యకు ఒక వైపు శరీర భాగాలు నుజ్జు నుజ్జ య్యాయి. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ వర్కర్స్ యూని యన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. కోట య్యకు మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి స్థాయిలో కోలుకునే వరకు ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ ఎం. రామ్మోహనరావు మున్సిపల్ నిధుల నుండి చికిత్స అందించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని పల్నాడు జిల్లా డీఈవో ఎం వెంకటేశ్వర్లు అన్నారు. నరసరావుపేట మండలంలోని యలమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలపై చర్చించారు. నాడు-నేడు పనులు, మధ్యాహ్న భోజనం, టోఫెల్ కార్యక్రమం పై ఆరా తీశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు పలు సూచనలు చేశారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రతి నిమిషం విలువైనదిగా విద్యార్థులు భావించాలన్నారు. ప్రతి పేద విద్యార్థి కి కార్పొరేట్ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు.

సచివాలయాల్లో కలెక్టర్ తనిఖీ



ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని అడ్డరోడ్డు దగ్గర, రాగన్న పాలెం,సుభాని నగర్ -1,2 సచి వాలయాల ను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్. శివ శంకర్ శనివారం తనిఖీ చేశారు. పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగే విధానాన్ని పరిశీలించారు. సంబంధిత సాంకేతిక సమస్యల గురించి సచివాలయంలోని వార్డ్ అడ్మిన్, విఆర్ఒలను , సిబ్బందిని అడిగి ఆయన తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంధించిన సిబ్బంది అందు బాటులో ఉంటున్నారా లేదా అని ఆరా తీశారు. సచివాలయ పరిధిలో జరిగే సేవల గురించి ప్రతి కార్యదర్శిని అడిగారు. ప్లానింగ్ కార్యదర్శుల విధులు, క్షేత్ర స్థాయిలో సమస్యల గురించి అడిగారు.

మిగిలిన సచివాలయ కార్యదర్శుల విధులు, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బంగారుతల్లి, ఆరోగ్య శ్రీ కార్డులు, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాల గురించి ఎఎన్ఎంలను అడిగి తెలుకున్నారు. సచివాల య పరి ధిలో జరిగిన బాల్య వివాహాల గురించిన వివరాలను అడిగారు. సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు సమన్వయం చేసుకొని విధులను సక్రమంగా చేసుకోవాలని ఆదేశించారు. తనిఖీలలో మున్సిపల్ కమిష నర్ గోవిందరావు, తహాశీల్దార్ జ్యాల నర సింహం, ఎంపి డిఒ శ్రీనివాసరావు, టి పి యస్ సునీత పాల్గొన్నారు.

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో

20న విజయవాడలో రాష్ట్ర సదస్సు

జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కేంద్ర బిజెపి , నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. శనివారం ఎం టి ఎం సి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కే.బి భవన్‌లో సిపిఎం విస్తృత సమావేశం సిపిఎం మండల నాయకులు నల్లపు కిషోర్ బాబు అధ్యక్షతన జరిగింది. పాశం రామారావు మాట్లాడుతూ మతోన్మాది బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసిందని అన్నారు. తద్వారా నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి, సామాన్య ప్రజలపై జీఎస్టీ, ధరల ప్రభావం పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలను అదుపు చేయకపోగా, అటు వ్యవసాయ రంగాన్ని, ఇటు పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ అంబానీలకు కట్టబెట్టేందుకు అనేక చట్టాలు చేస్తుందని ఆయన విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, మత విధ్వంసాలు సష్టిస్తూ, దుర్మార్గపు పరిపాలన సాగిస్తుందని ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని, కల్లబొల్లి మాటలు చెప్పిన నరేంద్ర మోడీ, రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు. రాష్ట్రాలపై పెత్తనం చేస్తూ, రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించి వేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికార పక్షమైన వైఎస్ఆర్సిపి, ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలు నరేంద్ర మోడీ విధానాలకు అనుగుణంగా బిజెపిని బలపరుస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి, రైతులను నష్టపరిచే మూడు నల్ల చట్టాలను దేశవ్యాప్తంగా అందరూ వ్యతిరేకిస్తున్న, వైసిపి, టిడిపి పార్టీలు నల్ల చట్టాలకు అనుకూలంగా ఓటు వేయడం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపిని, ఆ పార్టీని బలపరిచే వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి పెను ప్రమాదంగా మారిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, నాయకులు కాజా వెంకటేశ్వరరావు, కంచర్ల జేమ్స్, పల్లె కష్ణ, ఎన్వి రాజ్, అమ్మిశెట్టి రామారావు, పల్లపాటి సుబ్బారావు, పల్లె భార్గవ్, జెట్టి రాంబాబు, లటికే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పాశం రామారావు

నీటి కాలుష్యం సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 2వ వార్డు, పరమాయ కుంటలో నీటి కాలుష్యం సమస్యను పరిష్కరించాలని స్థానిక 165వ వార్డు సచివాలయంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు గుంటూరు నగర తూర్పు కమిటీ అధ్యక్షురాలు టి.రాధ మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో పలు చోట్ల డయేరియా వ్యాప్తి చెంది పిల్లలు, పెద్దలు ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. పరమాయ కుంటలో మరమ్మతుల కోసం గుంతలు తవ్వి వదిలేశారని, ఆ గుంతల్లోకి పక్కనే ఉన్న మురుగునీరు వచ్చి కలుస్తుందని, ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కావున అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సాగర్, భూలక్ష్మి, కుమార్, మోతి, మున్ని తదితరులు పాల్గొన్నారు.


సచివాలయంలో వినతిపత్రం ఇస్తున్న ప్రజలు, నాయకులు




మాట్లాడుతున్న బండి శ్రీనివాసరావు, ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు, పెన్షనర్లు



'భాష్యం'లో తరంగ్ కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

పట్టుదల, క్రమశిక్షణ, ఏకాగ్రత ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సునాయాసంగా సాధించవచ్చని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రమణ యశస్వి అన్నారు. శనివారం భాష్యం ఐఐటి ఫౌండేషన్ అకాడమీ ఆధ్వర్యంలో భాష్యం రామసేతు క్యాంపస్‌లో 'తరంగ్ ది వేవ్' పేరుతో కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ మాట్లాడుతూ యువత ఈ వయసులో ఏది మంచి, ఏది చెడు అన్న విచక్షణతో మెలుగుతూ లక్ష్యసాధన దిశగా కషి చేయాలన్నారు. విశ్రాంత అధ్యాపకులు ఎన్.తిరుపతయ్య మాట్లాడుతూ నేటి యువతరం ఆకాశమే హద్దుగా ఎన్నో గొప్ప విజయాలను సాధిస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా ఎదగాలన్నారు. భాష్యం చైర్మన్ రామకష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని, తాము ఏ రంగాన్ని ఎంచుకున్నా అందులో ప్రావీణ్యతను సంపాదించేలా కషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో భాష్యం డైరెక్టర్ హనుమంతరావు, రామసేతు ప్రిన్సిపాల్ షఫీ, భాష్యం ఐఐటి ప్రోగ్రామర్ ఆనంద్ కుమార్, ఆయుర్వేద వైద్యులు కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగిరాకుంటే ఉద్యమం ఉద్ధృతం

- ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎపిజెఎసి రాష్ట్ర చైర్మన్ బండి శ్రీనివాసరావు అన్నారు. జెఎసి ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం స్థానిక తాలూకా సెంటర్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి బటన్ నొక్కుతున్నారని, మరి ఉద్యోగుల బటన్ ఎప్పుడు నొక్కుతారు అని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇచ్చినా, వాటిని ఏ హాస్పిటల్లోనూ అనుమతించట్లేదని, మెడికల్ రియంబర్స్‌మెంట్ కూడా బాగా జాప్యం జరుగుతుందన్నారు. ఉద్యోగులు చెల్లిస్తున్న డబ్బును కూడా మెడికల్ రియంబర్స్మెంట్‌కు వాడట్లేదన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమం మరింత ఉదతం చేస్తామని, 2022 ఫిబ్రవరి 3 బిఆర్‌టిఎస్ కార్యాక్రమాన్ని మైమరిపించేలా ఈనెల 27న ఛలో విజయవాడ నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. కావున తక్షణం ప్రభుత్వం ఆ విషయాన్ని గమనంలోకి తీసుకొని ఉద్యోగులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఏపీ జేఏసీ గుంటూరు జిల్లా చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోగా ఉద్యోగులు దాచుకున్న జి.పి.ఎఫ్, ఏ.పీ.జి.ఎల్.ఐ సొమ్మును ప్రభుత్వం వాడుకుంటుందని విమర్శించారు. దానివలన ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందన్నారు. తక్షణం ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.23,500 కోట్ల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ శెట్టిపల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి తక్షణం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బసవలింగారావు, వేలంగిణిరాజు, ఎపిఎన్‌జిఒ నాయకులు శ్యాంసుందర్, కూరాకుల శ్రీనివాసరావు, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు. తొలుత నల్ల బ్యాడ్జీలు ధరించి తాలూకా కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ కూడలి వరకు నిరసన ప్రదర్శన చేశారు. **ప్రజాశక్తి-తెనాలి** :ఉద్యోగులు, ఫించనుదారుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య దోరణిని విడనాడాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘ జేఏసి నాయకులు ధ్వజమెత్తారు. ప్రభుత్వ దోరణిని వ్యతిరేకిస్తూ జేఏసి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శనివారం ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ శివాజిచౌక్, గాంధీచౌక్ మీదుగా కొనసాగింది. ర్యాలీలో జేఏసి చైర్మన్ డి.శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎస్ రామచంద్రరావు, డివి సుబ్బారావు, సాంబశివరావు, ఆంధ్రా ప్యారిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎ.రామచంద్రరావు, ఎన్జీవో అసోసియేషన్ నాయకులు బి.కృష్ణమోహన్, సిహెచ్ విద్యాసాగర్, కెఎస్ఎస్ కుమార్; కె.నాంచారయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, సిఐటియూ నాయకులు కె.బాబుప్రసాద్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పొన్నూరు రూరల్** : ఏపీజేఏసీ పొన్నూరు తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దారు కార్యాలయం ఎదుట ధర్నా, మరియు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏపీజేఏసీ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు, కార్యదర్శి జి. శ్రీనివాసరావు, పెన్షనర్ల జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ప్రసాదరావు , పొన్నూరు పెన్షనర్ల ఉపాధ్యక్షులు ఎన్. శివప్రసాద్, ఎఐటియుసి అధ్యక్షులు ఆరేటి రామారావు, ఏ పి టి ఎఫ్ మండల అధ్యక్షులు ఎం. ఎం. ఖుద్దుస్ , ప్రధాన కార్యదర్శి .ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



తెనాలిలో నిరసన


పొన్నూరులో నిరసన



'హిందూ ఫార్మసీ'లో ఫార్మా ఉమెన్స్ లీగ్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసి కళాశాలలో మహిళా అధ్యాపకుల ఉమెన్స్ లీగ్ -2024 శనివారం నిర్వహించారు. అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ టీచర్స్ ఆఫ్ ఇండియా, ఎపి మహిళా ఫోరం, హిందూ ఫార్మసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీలలో వివిధ ఫార్మసీ కళాశాలల నుంచి సుమారు 50 మంది మహిళా అధ్యాపకులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్‌చైర్మన్ డాక్టర్ ఆర్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన మహిళా అధ్యాపకులకు ప్రిన్సిపల్ బహుమతులు ప్రదానం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి అమానుషం

ప్రజాశక్తి -మాచర్ల



మంత్రి అంబటి రాంబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల సమక్షంలో వైసిపి గుండాలు దాడి చేయటం అమానుషమని కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ డాక్టరు యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దగా డిఎస్సిని రద్దు చేసి మెగా డిఎస్సిని ప్రకటించాలని కోరుతూ మంత్రి అంబటి రాంబాబుకు సత్తెనపల్లిలో శుక్రవారంవినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళిన యూత్ నాయకులు రామారావు, విద్యార్థి నాయకులపై పోలీసుల సమక్షంలో వైసిపి గుండాలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే ఆరెస్టు చేయాలని, మంత్రి బహిరంగంగా క్షమాపణలు చేప్పాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.



పలు పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పరిధిలోని పాటిబండ్ల ఆర్.సి.యం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి వై. ప్రసాద రావు శనివారం సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులకు "మోటివేషన్ క్లాసు" ద్వారా పదవ తరగతి పరీక్షలలో 100% శాతం ఉత్తీర్ణత పొందే విధంగా, కష్టపడి చదవాలో వివరించారు. అనంతరం 'జగనన్న గోరుముద్ద- మధ్యాహ్న భోజన పథకం' పథకాన్ని పరిశీలించారు.విద్యార్థులకు రుచిగా, శుభ్రంగా, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల రిజిస్టర్లు రికార్డులు, 'బంగారు తల్లి' హిమోగ్లోబిన్ కార్డ్స్, పేపర్లు పరిశీలించారు.



వైసిపిలో చేరిన మాజీ కౌన్సిలర్

ప్రజాశక్తి - మాచర్ల

తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ షేక్ రషీద్ పార్టీని వీడి వైసిపి పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి సమక్షంలో రషీద్ వైసిపిలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు తదితరులు పాల్గొన్నారు.

'మదార్‌సాహెబ్ తనపదవికీ రాజీనామా చేయాలి'



వైసిపి పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలిచిన మదాం ˉసాహెబ్ పార్టీకి రాజీనామా చేసి, తెలుగు దేశం పార్టీలో చేరడం కాదని, కౌన్సిలర్ పదవికి కూడా రాజీనామా చేస్తే బాగుంటుందని వైసిపి పార్టీ మైనార్టీ నాయకులు కోరారు. మాచర్లలోని వైసిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపిలో చేరిన వారు పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డిని విమర్శించటం తగదని అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు, నాయకులు షేక్ జలీల్, షేక్ యాసిన్, షేక్ కరిముల్లా, ఉప్పలపాడు జాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ సులేమాన్, షేక్ కరిముల్లా(టాక్టర్ కరిముల్లా)షేకు సుభాని పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

ప్రజాశక్తి-నాదెండ్ల



బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా మండలంలోని శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శనివారం మండల స్థాయి ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి పాల్గొన్నారు. మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ శాంత కుమారి అధ్యక్షత వహించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006,జి ఓ ఎం ఎస్ 31 పై నాదెండ్ల మండల స్థాయి ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. బాల్య వివాహల నిషేధ చట్టం 2006 పై అవగాహన కలిగిస్తూ బాల్య వివాహాలు జరిపినట్లైతే ప్రత్యక్షంగా పరోక్షంగా బాల్య వివాహానికి హాజరైనవారికి రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని అన్నారు. జీవో ఎంఎస్ 31 పై అవగాహన కలిగిస్తూ గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీలకు చైర్మన్ గా ఉన్న గ్రామ సర్పంచులు బాల్య వివాహాలు జరగకుండా ప్రధాన పాత్ర పోషించాలని అవగాహన కలిగించారు. ఫోక్సో చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న మేజర్ వరుడికి 20 సంవత్సరాలు,16-18 సంవత్సరాలు లోపు మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న వరుడికి పదేళ్ల కఠినగార జైలు శిక్ష విధిస్తారని చెప్పారు. బాల్య వివాహం జరిగితే బాలలు తమ హక్కులు కోల్పోతారని చెప్పారు. బడి బయట ఉన్న పిల్లలను ఎంతమంది గుర్తించారు, బడిలో ఎంతమందిని జాయిన్ చేశారనే మొదలైన అంశాలపై నివేదిక ఇవ్వాలని ఆమె కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జూన్ 14 2023న బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 అనుసరించి జీవో ఎంఎస్ 31, మరియు 39 ను ఉత్తర్వులు ఇచ్చింది అని అన్నారు ఆ ఉత్తర్వులు ప్రకారం బాల్యవివాహాల నిషేధ కమిటీలో 9 మంది సభ్యులు ఉంటారని వారందరూ కూడా ప్రతినెల సమావేశమై బాల్య వివాహాలు, బాలలకు సంబంధించిన రక్షణ సంరక్షణ చర్యలను తీసుకోవాలని సూచించారు. ప్రతినెల రివ్యూ నిర్వహించాలని సచివాలయం సిబ్బందితో కలిపి ఎంఎడీవోలను ఆదేశించారు. అనంతరం జడ్పిటిసి మస్తాన్ రావు, పిడిసిసి చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడారు. ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, ఎంఈఓ కృష్ణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలు వ్యాపారస్తులు టిడిపి గెలుపునకు కృషి చేయాలని టిడిపి నరసరావుపేట ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేటలోని ఓ కళ్యాణ మండపంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతలతో, పట్టణ న్యాయవాదులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో లావు కృష్ణ దేవ రాయలతో కలిసి డాక్టర్ చదలవాడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ వైసిపి విధానాలు నచ్చక ఎంపి పదవికి వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు త్వరలో అధి.కారికంగా టిడిపి లో చేరేందుకు ముహూర్తం ఖరా రైందన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు న్యాయవాదులు అరవిందబాబు, శ్రీకృష్ణ దేవ రాయలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ న్యాయవాది సిహెచ్ నాగే శ్వరరావు, సిహెచ్ ఆంజనేయులు పాల్గొన్నారు..

జంగమేశ్వరపాడు దాడి ఘటనపై టిడిపి త్రీ మెన్ కమిటి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బలహీన వర్గాల లక్ష్యంగా పల్నాడు ప్రాంతంలో దాడులు పెరిగాయని, పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి ఇంట్లో శుభకార్యం జరిగితే బలహీన వర్గాల రక్తం పారినట్లేనని, పిన్నెల్లి రాజకీయ ఎదుగుదల కోసం బలహీన వర్గాల మధ్య చిచ్చు పెడుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. జంగమహేశ్వరపాడు ఘటనలో గాయపడిన క్షతగాత్రులను శనివారం టిడిపి నేతలతో కలిసి అరవిందబాబు పరామర్శించారు. అనంతరం అరవిందబాబు మాట్లాడుతూ వైసిపి వర్గీయులు యదేచ్ఛగా హత్యలు దాడులు చేస్తుంటే పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.యాదవ సామాజిక వర్గానికి చెందిన పాశం రాజు,గాజుల అంజి,గుమ్మా శ్రీను పరామర్శించి దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దాడికి గురైన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. త్రీ మెన్ కమిటీ సభ్యులలో ఒకరైన ఒంగోలు పార్లమెంట్ ఇన్ చార్జ్ డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ మాట్లాడారు. టిడిపి రాష్ట్ర యాదవ సాధికార కన్వీనర్ వై. నాగేశ్వరరావు యాదవ్,బీసీ సెల్ జోన్-4 కోఆర్డినేటర్ తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, పల్నాడు జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, పల్నాడు జిల్లా టీడీపీ బీసీ సెల్ కన్వీనర్ కడియం కోటి సుబ్బారావు,పల్నాడు జిల్లా బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దమ్మాటి మల్లికార్జున, మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న టిడిపి నేతలు

మట్టి ఖర్చులకు రూ 20 వేలు సాయం

ప్రజాశక్తి-మాచర్ల

గుళ్ళపాడు-కళ్ళకుంట మార్గ మధ్యలో శనివారం ఉదయం ఆటో ప్రమాదం జరిగింది. ఆటో బోల్తా ఘటనలో కంభంపాటి చినదానియేలు మరణించారు. మరోకరికి గాయాలయ్యాయి. మరణించిన చినదానియేలు మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి సందర్శించి సంతాపం ప్రకటించారు. దానియేలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం వారికి రూ 20 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. బ్రహ్మారెడ్డి వెంట నాయకులు వెంకటేశ్వర్లు, పుల్లయ్య, వీరాంజనేయులు, సైదా, మధు, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సేవలాల్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి- విజయపురిసౌత్

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని తెలంగాణ రాష్ట్ర దీక్ష గురువు భోజు మహరాజ్ అన్నారు. శనివారం విజయపురి సౌత్ లోని సేవలాల్ మహరాజ్ ఆలయం లో జరిగిన సేవలాల్ 285 వ జయంతి ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భోజు మహరాజ్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విలేకరులపై దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి -రెంటచింతల

పత్రికా స్వేచ్ఛను కాపా డాలని పత్రికా విలేకరులపై దాడులు అరికట్టాలని కోరుతూ జర్నలిస్టులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రెంటచింతలలో శనివారం పురవీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠా యించారు. అమరావతి రిపోర్టర్ పరమేశ్వరరావు పై దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు.

'మంత్రి అంబటి పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



మంత్రి అంబటి రాంబాబు పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని టిడిపి నాయకులు తెలిపారు. సత్తెనపల్లి రఘురాం నగర్ లోని టిడిపి ప్రజావేదికలో టిడిపి నేతలు శనివారం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు పెద్ద అల్లుడు ద్వారా పంచాయితీ సెక్రటరీ ల నుండి ఓటరు యొక్క కులం ,ఫోన్ నంబర్ ను అనధికారికంగా సేకరిస్తున్నారని, ఇది ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు చేస్తున్న పన్నాగమేనన్నారు. ఇప్పటికే కొన్నివర్గాల వారికి తాయిలాలు ఇచ్చారని, ఈ విషయమై స్పష్టమైన ఆధారాలున్నట్లు చెప్పారు. ఓటరు కులం, ఫోన్ నంబర్‌ను తన పెద్ద అల్లునితో సేకరిస్తున్న విషయమై కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేయనున్నట్లు పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధులు ఎ.సాంబయ్య, పి.వెంకట కోటయ్య, కె.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు తెలియజేశారు.



టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి -మాచర్ల

రానున్న ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ హింసను ప్రేరేపించని, అభివృద్ధి, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే తెలుగు దేశం, జనసేన పార్టీలను గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వైసిపి కౌన్సిలర్ మదార్‌సాహెబ్ ఆధ్వర్యంలో 60 ముస్లిం మైనారిటీ కుటుంబాలు, మోసిన్ ఆధ్వర్యంలో మరో 30 ముస్లిమ్ మైనారిటీ కుటుంబాలు, ప్రభుత్వ వైద్యశాలకు సమీపంలోని ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన మరో 35 కుటుంబాలు శనివారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ళ మధుబాబు, యువజన సంఘ రాష్ట్ర నాయకులు కుర్రి శివారెడ్డిలు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రైతులకు ఆదాయం కోసం బిఎంసి యూనిట్లు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రత్తిపాడు, పెదనందిపాడులో పాలకేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు, పెదనందిపాడు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జనగన్న పాలవెల్లువ కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ప్రత్తిపాడు , పెదనందిపాడు మండలం గిరిజవోలు లోని బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, (బిఎంసి) పాల సేకరణ కేంద్రాలను పరిశీలించారు. తొలుత ప్రత్తిపాడు లోని సచివాలయం 3 వద్ద ఏర్పాటు చేసి పాల సేకరణ కేంద్రాన్ని, గిరిజవోలు గుంటపాలెం లోని కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. గతంలో లీటరుకు రూ.41 ఇచ్చేవారని,ప్రస్తుతం రూ.60 ఇస్తున్నారని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతి కార్యదర్శులు, యంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి సాంకేతిక సమస్యల పరిష్కారానికి కషి చేయాలని ఆదేశించారు. రిజిస్టర్ అయిన రైతులకు అవగాహన కల్పించి పాల సేకరణ కేంద్రాల్లో పాలు పోసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల సేకరణ సందర్భంగా పాలు టెస్టింగ్ చేసే యంత్రాలు, బిల్ జనరేట్ చేసి యంత్రాలలో సాంకేతిక సమస్యలు లేకుండా చూసి రైతులకు ఎప్పటికప్పుడు రశీదులు అందించాలని, పాల సేకరణ కేంద్రాల్లో పని చేసేటువంటి సిబ్బందికి సరైన శిక్షణ అందించాలని ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జేడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



రైతులకు ఆదాయం కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బిఎంసీ లను ఏర్పాటు చేసిందని, దీని వలన రైతులకు లీటరుకు రూ.20/- వరకు లాభం వస్తుందని , సిబ్బంది అందరు మనసుపెట్టి సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ జె.మోహన్ రావు, పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు , వాలంటీర్లు పాల్గొన్నారు.



మురుగు తీశారు... కుప్పలు ఎత్తటం మరిచారు...

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి కార్పొరేషన్ అధికారులు నగరంలో పారిశుధ్య సమస్యను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నగరంలోని ప్రధాన కూడలిగా పేరొందిన మిద్దె సెంటర్‌లో గురువారం మురుగు కాలువల్లో పూడిక తీశారు. పూడికను కుప్పలుగా రహదారిపై వేసిన సిబ్బంది ఇంతవరకు తొలగించలేదు. దీని వలన దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించటం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కుప్పల్ని తీసి వేయించాలని ప్రజలు కోరుతున్నారు.



మూడో వార్డు పర్యటనలో చైర్‌పర్సన్ రాధిక

శానిటేషన్ మెరుగుదలకు చర్యలు

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక శనివారం పట్టణంలో పర్యటించారు. మూడవ వార్డులో పర్యటించిన ఆమె సైడ్ డ్రెయిన్లు పూడిక తీయించారు. కాలువల వెంట పెరిగిపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగింప చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమె దృష్టికి తెచ్చిన సమస్యలను విన్నారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో ముఖ్యంగా శానిటేషన్ మెరుగుపరిచేందుకు ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆమె వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కెహెచ్ నిర్మల, ఏ ఈ రాజా ఫణీంద్ర, కౌన్సిలర్ ఆవుల కోటయ్య, మాజీ కౌన్సిలర్ టి రమేష్, శానిటరీ ఇనస్పెక్టర్ సుబ్బారావు, మేస్త్రి కుమార్, సచివాలయ శానిటేషన్ సిబ్బంది తదితరులున్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. చక్రవర్తి సూచించారు. శనివారం యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వడ్డేశ్వరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎయిడ్స్ వ్యాధిపై వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో ఎయిడ్స్ గుర్తును విద్యార్థినీ విద్యార్థులు మానవహారం నిర్వహించి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. కలుషిత సిరంజీలు, షేవింగ్ బ్లేడ్లు, రక్త మార్పిడి, అలైంగిక శంగారం తదితర కారణాల వలన ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్. సుప్రియ తెలియజేశారు. పాతూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం పొగాకు ఉత్పత్తులు వాడకం వలన కలిగే అనారోగ్య సమస్యలను వివరిస్తూ వాలంటీర్లు గ్రామంలోని ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించినట్లు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి. పార్ధసారధి వర్మ,



ప్రొఫెసర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సుబ్బారావు, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ గంధర్భ స్వైన్, డాక్టర్ సుమన్ తదితరులు వాలంటీర్లను అభినందించారు.



హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న పాండురంగారావు

సీకే హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి మంగళగిరి

సికే హైస్కూల్ 80వ వార్షికోత్సవ వేడుకలు శనివారం మంగళగిరిలోని హైస్కూల్ ఆడిటోరియంలో జరిగాయి. హైస్కూల్ కరస్పాండెంట్ టీ పాండురంగారావు అధ్యక్షతన సభలో హై స్కూల్ కమిటీ అధ్యక్షులు సిహెచ్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ్యులు వి వినయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతా కిరణ్, సీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ రత్నబాబు, డిగ్రీ కళాశాల డీన్ దామర్ల వెంకట నరసింహారావు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

వైసిపికి జొన్నలగడ్డ రాజీనామా

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం వెలగపూడి గ్రామ వైసిపి అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి జొన్నలగడ్డ కిషోర్ శనివారం రాజీనామా చేశారు. తుళ్లూరులో విలేకరులతో మాట్లాడుతూ 27 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించానని, వైసిపి స్థాపించాక అందులో చేరానని చెప్పారు. రాజధానిగా అమరావతే ఉంటుందని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక మాట మార్చారని, అమరావతి విషయం లోనే కాకుండా అనేక విషయాల్లో మాట తప్పడం తనకు చాలా బాధ కలిగించిందని చెప్పారు. వైసిపిలో ఉంటూ అమరావతి ఉద్యమంలో పాల్గొన్నానని, రాజధానికి మద్దతుగా నిలిచిన టిడిపి, జనసేనను బలపరుస్తానని తెలిపారు.

ఆత్మకూరులో నారా బ్రాహ్మణి పర్యటన

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

ఆత్మకూరు లోని చేనేత డైయింగ్ షేడ్‌ని నారా బ్రాహ్మణి శనివారం పరిశీలించారు. చేనేత డైయింగ్ కార్మికులను అడిగి పని విధానాన్ని తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా చేనేత డైయింగ్ కార్మికులుగా పనిచేస్తున్నా గుర్తింపు లేదనీ ఈ సందర్భంగా కార్మికులు వాపోయారు. మా కష్టం ఎక్కువ అయినప్పటికీ వచ్చే ఆదాయం తక్కువ అని తెలిపారు. నూలుకి రంగులు అద్దె ప్రక్రియ ఎంతో కష్టంతో కూడుకున్నదని అయినా మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి గుర్తింపు, సహాయం అందడం లేదని బ్రాహ్మణికి చేనేత డైయింగ్ కార్మికులు వివరించారు. డైయింగ్ ప్రక్రియలో వాడే కెమికల్స్ వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మాకు తెలిసిన పని ఇది ఒక్కటే కాబట్టి దీనినే నమ్ముకొని పనిచేస్తున్నానీ వివరించారు. వర్షా కాలం పని ఎక్కువ ఆదాయం తక్కువ ఉంటుంది అయినా ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదని నారా బ్రాహ్మణి కి కార్మికులు వివరించారు.



పేరుకలపూడిలో చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ తదితరులు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవితో కలిసి మండలంలోని మూడు గ్రామాలు చెందిన వారికి శనివారం వారి ఇళ్లకు వెళ్లి చెక్కులను అందించారు. మంచి కల పూడి గ్రామానికి చెందిన నరిశెట్టి రంగారావుకు రూ.60 వేలు పేరు కల పూడికి చెందిన నల్లగొర్ల శంకర్రావుకు రూ. 65వేలు రేవేంద్రపాడు గ్రామానికి చెందిన షేక్ రుక్సానా కు రూ.40 వేల చెక్కులు అందించారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ జగన్ పేదల పక్షపాతి అని పేదలకు ఏ ఆపద వచ్చిన తక్షణం స్పందించి ఆదుకుంటారన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పై విమర్శల అస్త్రం ప్రయోగించారు. కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూప వాణి, జెడ్పిటిసి మేకతోటి అరుణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు, సర్పంచులు గంపల గంగాధర్ బోళ్ళ, శ్రీనివాసరెడ్డి పలుకూరి, మేరమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు ఏమి నేని రవీంద్ర షేక్ నాగూర్ పలుకూరి శామ్యూల్ యార్లగడ్డ చిన్న షేక్ బాజీ వి రజనీకాంత్ పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విశ్రాంత రైల్వే ఉద్యోగి ఆశీర్వాదం

ప్రజాశక్తి-తాడేపల్లి

అందివచ్చిన ప్రతి అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని విశ్రాంత రైల్వే ఉద్యోగి ఆశీర్వాదం అన్నారు. శనివారం తాడేపల్లి ముగ్గురోడ్డులో జరుగుతున్న ట్యూషన్ పాయింట్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. చదువు మీద శ్రద్ధ పెట్టాలని పిల్లలకు సూచించారు. చదువుతో ఉన్నత భవిష్యత్తు సొంత అవుతుందన్నారు. జ్ఞాన సముపార్జనకు విద్య తప్ప మరో మార్గం లేదని చెప్పారు. చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని కోరారు. చదువును నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడంతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకోవడానికి వీలుగా ఈ ప్రాంతంలో తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో



మాట్లాడుతున్న ఆశీర్వాదం

ట్యూషన్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చదువుతో పాటు కోలాటం, డ్యాన్స్ తదితర అంశాలను భవిష్యత్తులో పిల్లలకు నేర్పించడం జరుగుతుందని హామీనిచ్చారు. స్థానికుల సహకారం ట్యూషన్ పాయింట్ అభివృద్ధికి బాగా ఉపయోగపడుతుందని చెప్పారు. స్థానిక చర్చి పెద్దలు ఆర్.జడ్సన్ మాట్లాడుతూ తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన ట్యూషన్ పాయింట్‌లో 40 మంది విద్యార్థులు విద్యనభ్యసించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఝాన్సీ, గణిత ఉపాధ్యాయులు రుషి, లీలమ్మ, గోపమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.



సెలూన్ కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలోని నాయిబ్రాహ్మణులకు నారా లోకేష్ సహకారంతో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు శనివారం సెలూన్ కుర్చీలు అందజేశారు. పట్టణానికి చెందిన తాడేపల్లి ప్రసాద్, తాడేపల్లి ఆంజనేయులకు సెలూన్ కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో డి.సుందరరావు యాదవ్, మరియదాసు, ఎం.పుల్లారెడ్డి, వి.శివశంకరరావు,

వధువుకు ఆలపాటి పెళ్లి కానుక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి నియోజకవర్గ పరిధిలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందిస్తున్న పెళ్లికానుక ప్రజాదరణ పొందింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెనాలి మండలం అంగలకుదురు గ్రామానికి చెందిన పోశం ఆంజనేయులు, లక్ష్మి పార్వతి దంపతుల కుమార్తె దుర్గ వివాహం సందర్భంగా శనివారం ఆమెకు మంగళసూత్రం అందజేశారు. స్థానిక టిడిపి కార్యకర్తలు వదువుకు చీర, సారె ను సంప్రదాయంగా అందించారు.

భళా..బాలోత్సవం

అలరించిన సాంస్కృతిక పోటీలు

సృజనాత్మకతను నిరంతరం ప్రోత్సహించాలి : లావు రత్తయ్య







ప్రజాశక్తి-గుంటూరు

మట్టితో బొమ్మలు.. విచిత్ర వేషధారణలు..ఉరిమే ఉత్సాహంతో డ్యాన్సులు..చిత్రలేఖన పోటీలు ఇలా రకరకాల సాంస్కృతిక, విద్యాపరమైన అంశాల్లో బాలికలు, బాలురు పోటీ పడ్డారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీసేందుకు జెవివి ఆధ్వర్యంలో స్థానిక హిందూ కాలేజి ప్రాంగణంలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న గుంటూరు జిల్లా బాలోత్సవం శనివారం అత్యంత ఉత్సాహవంతమైన వాతావరణంలో ప్రారంభమైయ్యింది. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి వేలాది మంది విద్యార్థులు ఈ పిల్లల పండుగకు తరలివచ్చారు. తొలుత బాలోత్సవం నిర్వహణ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన ప్రారంభ సభ నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త, విజ్ఞాన్ సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య డోలు వాయించి బాలో త్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ పూర్వం విజ్ఞానం కలిగిన వారిని గొప్ప వారు అనేవారని, కానీ నేటి ఆధునిక సమాజంలో సృజనాత్మకత, నైపుణ్యం కలిగిన వారిని గొప్పవారని అంటున్నారన్నారు. కావున ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించటానికి కృషి చేయాలన్నారు. పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠాన్నీ ఒక ప్రాజెక్టులాగా మలచటానికి ప్రయత్నించాలన్నారు. పాశ్చాత్య దేశాలలో ప్రాజెక్టు రూపంలో బోధనా పద్ధతి ఉంటుందని, అటువంటి విద్యా విధానాన్ని ఇక్కడా అమలు చేయాలన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతి విషయాన్నీ నిశితంగా పరిశీలిస్తారని, చిన్న వయస్సులో పేదరికం గురించి, శ్రమ ప్రాధాన్యత తెలిసిన వారే పెద్దయ్యాక గొప్ప వారు అవుతారన్నారు. చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఇటువంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో సమైఖ్యతా భావం అలవడుతుందన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు వారికి ఉన్న నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఏటా బాలోత్సవం నిర్వహిస్తున్న నిర్వాహకుల్ని వై.వి.ఆంజనేయులు ఈ సందర్భంగా అభినందించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత కార్పొరేట్ విద్యా విధానంలో పిల్లలపై తీవ్రమైన ఒత్తిడి ఉందని, మానసిక ఉల్లాసం కొరవడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో వారిలో సృజనాత్మకతను వెలికితీయటానికి, ఈ బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఖమ్మంలో వాసిరెడ్డి రమేష్ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లోనూ బాలోత్సవాలు నిర్వహిస్తున్నా మని, రాష్ట్ర వ్యాప్తంగా 40 ప్రాంతాల్లో జరుగుతున్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో 100 చోట్ల నిర్వహిస్తామని పేర్కొన్నారు. అమరావతి బాలోత్సవం కన్వీనర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ



రోజువారీ పాఠశాల సమయంలో 60 శాతం విద్యకు, 40 శాతం విద్యేతర కార్యక్రమాలకు ఉండాలని, అప్పుడే విద్యార్థి సమగ్రంగా అభివృద్ధి చెందుతాడని అన్నారు. కానీ ప్రస్తుత విద్యా విధానం ర్యాంకుల చుట్టూ తిరుగుతోందన్నారు. అనంతరం వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. వెస్టన్ డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రస్, మిమిక్రీ, ఏకపత్రాభినయం, శాస్త్రీయ సంగీతం, పద్య పఠనం, స్పెల్‌బి, డ్రాయింగ్, కేలియోగ్రఫీ, మట్టితో బొమ్మలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమలో హిందూ కాలేజి సెక్రెటరీ చెరువు రామకృష్ణమూర్తి, అభ్యాస్ అకాడమీ సిఇఒ డాక్టర్ బి.ఫణిపవన్ శాస్త్రి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు ఎన్.తిరుపతయ్య, బాలోత్సవం ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్, కన్వీనర్లు డాక్టర్ యం.బోసుబాబు, కెవిఎస్ దుర్గారావు, టి.జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైవి ఆంజనేయులు, హాజరైన విద్యార్థులు



ఘనంగా ఆర్‌విఆర్ కాలేజీ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందచేస్తున్న సినీ యాక్టర్ గోపిచంద్ తదితరులు

జీవితంలో విద్యార్థి దశ ఎన్నో మధుర జ్ఞాపకాలను నింపు తుందని, అందుకు తగ్గట్టు తమ విలువైన సమయాన్ని ఉన్నత స్థాయికి చేరే లక్ష్యంతో సరైన ప్రణాళికను రూపొందించుకోవాలని ప్రముఖ సినీ నటులు తొట్టెంపూడి గోపీచంద్ పేర్కొన్నారు. శనివారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి 39వ వార్షికోత్సవ వేడుకలకు గోపిచంద్, ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ వజ్జా సాంబశివరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత కళాశాల ప్రాంగణంలోని రాయపాటి వెంకట రంగారావు, జాగర్లమూడి చంద్రమౌళి విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కళాశాలలో అర్హులైన 277 మంది విద్యార్థులకు రూ.20 వేల చొప్పున రూ. 55 లక్షల 40 వేలు స్కాలర్‌షిప్‌లు, వివిధ కోర్సులలో ఉత్తమ ఫలితాలు సాధించిన 19 మంది విద్యార్థులకు ఎండోమెంట్ క్యాష్ అవార్డులు అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ 2006 - 2007 విద్యా సంవత్సరం నుండి ఇప్పటి వరకు 2,099 మంది విద్యార్థులకు దాదాపు రూ.3.53 కోట్లు పైగా నగదు స్కాలర్ షిప్ అందజేసినట్లు పేర్కొన్నారు.ప్రొఫెసర్ వజ్జా సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఆవిష్కరణలను చేస్తూ అంకుమపరిశ్రమల స్థాపనల దిశగా పయనించాలన్నారు. అనంతరం జానపద, సాంస్కృతిక, నృత్యనాట్య ప్రదర్శన, వివిధ రకాల ఆటలు, గ్రామీణ వాతావరణాన్ని తలపించే స్టాల్స్, చేతి కళాకతులచే తయారు చేసిన ఆటబొమ్మల స్టాల్స్ ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ , ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, వైస్- ప్రెసిడెంట్ జాగర్లమూడి మురళి మోహన్, కళాశాల పాలకమండలి సభ్యులు గద్దె మంగయ్య, పి. గోపి చంద్, కె.రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిఎం దర్శనం లేక సీనియర్ల కినుక

పార్టీ అధిష్టానం తీరు నచ్చక వైసిపి నుంచి తప్పుకుని టిడిపి లేదా ఇతర పార్టీల వైపునకు వెళ్లే నాయకుల సంఖ్య పెరుగుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు సిఎం దర్శనం తమకు దక్కడం లేదని అసంతృప్తితో వైసిపికి గుడ్‌బై చెబుతున్నారు. ఎన్నికలకు రెండు, మూడునెలల ముందే పెద్దసంఖ్యలో నాయకులు పార్టీకి దూరం అవుతున్నా వైసిపి అధిష్టానం ఏమాత్రం దిద్దుబాటు చర్యలు చేపట్టడం లేదు. వైసిపి జిల్లా అధ్యక్షుడితో పాటు వివిధ హోదాల్లో నాయకులు అనేకమంది తమ ఆవేదన చెప్పుకునేందుకు సిఎం జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని నొచ్చుకుంటున్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ తనకు సిఎం అపాయింమెంట్ ఇవ్వడంలేదని సీనియర్లు జోక్యం చేసుకోవాలని తాడికొండ సామాజిక యాత్ర సభలో చెప్పుకున్నా ఇంత వరకు అతీగతీ లేదు. చివరికి ప్రాంతీయ సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని జిల్లా బాధ్యతల నుంచి తప్పించారు. ఎమ్మెల్సీ జంగాకృష్ణ మూర్తి కూడా తనకు రాజకీయ గుర్తింపు లేదని, సిఎం అపాయింమెంట్ ఇవ్వడం లేదని ఏడాదిగా ప్రయత్నిస్తున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన పార్టీకి దూరం అయ్యారు. టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గతంలో సిఎంకు అత్యంత సన్నిహితుడయిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి కూడాఇదే కోవలో వైసిపికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులు కూడా సిఎంతో కాకుండా తనకు ఇతరులతో మాట్లాడించడంపై మనస్తాపంలో పార్టీకి దూరం అయ్యారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు కూడా ఇటీవల వైసిపికి రాజీనామా చేశారు. గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ తిరుమల వెంకటేశ్వం స్వామి దర్శనం అయినా దొరుకుతుందని, కానీ సిఎం జగన్ దర్శనం వైసిపిలోనే కీలక నేతలకే దక్కడం లేదని శనివారం మీడియా వద్ద వ్యాఖ్యానించారు. మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డికి కూడా గత మూడునెలలుగా సిఎం జగన్‌ను కలవలేకపోయారు. పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నించి విఫలమైన అనేక మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు క్రమంగా పార్టీకి దూరం అయ్యేందుకు ప్రత్నామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలుకు ముందే నియోజక వర్గాలకు ఇన్‌ఛార్జిల పేరుతో అభ్యర్థులను ప్రకటిస్తూ తాము ముందజలో ఉన్నామని చెప్పుకుంటున్న వైసిపికి కొత్త తలనొప్పులు వచ్చి పడుతున్నాయి. ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థులకు కూడా అసమ్మతి వెంటాడుతోంది.

వీక్షణం

గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా ప్రకటించిన ఎమ్మెల్యే ముస్తాఫా కుమార్తెను ఎంపికచేయగా డిప్యూటీమేయర్ సజీల, ఆమె తండ్రి షౌకత్ ప్రస్తుతం మౌనందాల్చారు. ముస్తాఫా కూతురు నూరిఫాతిమాకు తూర్పు నియోజకవర్గంలో వైసిపిలోని సీనియర్లు ఎంత వరకు సహకరిస్తారన్నదీ చర్చనీయాంశంగా మారింది. పత్తిపాడులో ఇన్‌ఛార్జిగా ఎంపిక అయిన బాలసాని కిరణ్ కూడా ఇంకా పూర్తిగా నియోజకవర్గంపై దృష్టిసారించలేదు. ఆయన్ను మార్చి మరొకరికి అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. మంగళగిరిలో గంజి చిరంజీవిని సమన్వయకర్తగా ఎంపికచేసినా ఆయన్ను కూడా మార్చి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల లేదా ఆమె కుమార్తెకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. తాడికొండలో పత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత విస్తృత పర్యటనలు చేస్తున్నారు. పొన్నూరులో ఎమ్మెల్యే రోశయ్యకు అసమ్మతి తీవ్రంగా ఉంది. ఆయనకు తప్ప మరి ఎవరికైనా టిక్కెట్ ఇవ్వాలని అసమ్మతి నాయకులు షరతు పెట్టడంతో ప్రస్తుతం ఆయన అభ్యర్థిత్వం పెండింగ్‌లో పడింది. రోశయ్య బావమరిది వెంకట రమణకు గుంటూరు లోక్‌సభకు ఖరారుచేయడంతో రోశయ్యకు అవకాశాలు తగ్గినట్టు చెబుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)